# శత్రువు

"ఎవరో నా కోసరం ఓ అమ్మాయి వచ్చిందండీ." అన్నది నేను రాగానే సుందరమ్మగారు. నేనా అమ్మాయి ఎవరా అని ఆలోచిస్తుండగానే ఆవిడ అన్నది ఇలా "నాలుగ్గంటలకి వస్తానన్నది. మిమ్మల్ని ఎక్కడికీ వెళ్ళవద్దన్నది."

ఆశ్చర్యపడుతూ నా గది తెరచి లోనికొచ్చి కూచున్నాను. టేబిల్ పైన 'రాధ' ఫోటో వుంది. నాకోసరం ప్రత్యేకించి నే చెప్పిన పోజులో కూచుని ఫోటో తీసుకొంది అది. క్రితం సుందరమ్మగారు చెప్పిన విషయం మర్చిపోయాను. రాధని తల్చుకొంటే ఒక్కోసారి నాకు అసూయ కూడా పుట్టేది. అసూయ పడకూడదనే అసూయ పడుతాను. అవును మరి! మగడు శత్రువు అంటూ చేచేతులారా - నా సుఖాన్ని పాడు చేసుకొన్నాను; వంటరి జీవితంలో మహదానందం ఏదో వుందని భ్రమపడి ఇప్పుడు విచారిస్తో కూచున్న అభాగ్య జీవిని! రాధకు పెళ్ళయి నాల్గు సంవత్సరాలు కావస్తోంది: మేం వేసుకొన్న పంతంలో అది ఓడిపోయింది. రవిని చూసి మనసు మార్చుకొందో! ఏదో గానీ వచ్చిన ఉద్యోగం కూడా కాలదన్ని పెళ్ళాడింది. దర్జాగా వుంది దాని బతుకు. దాని సౌందర్యం సార్థకమయింది; నా లావణ్యం నీట కలిసింది. పాతికేళ్ళు తిరిగిపోయాక ఎందుకో పెళ్ళంటే నా శరీరం జలదరిస్తుంది. కానీ.. పెళ్ళంటే...ఒక విధంగా అసహ్యభావం వుంది. ఎలాగైతే ఏం? పాతికేళ్ళు గడిచాక ఆ పైన జీవితము గడవకపోతుంది? అదంతా పోనీ...నాకోసరం వచ్చిన పిల్లెవరు? ఎవరో అయివుంటుంది. ట్యూషన్ చెప్పను నేమో; అంతే అయివుంటుంది. అంతకు మినహా ఎవరొస్తారు? హాల్లో గడియారం నాల్గుగంటలు కొట్టింది. నాగదిలో చెప్పులు శబ్దం కాగానే తలెత్తి చూశాను. ఎవరా అమ్మాయి? రాధ!

"నువ్వా?" ఎప్పుడు రావడం?" అన్నాను ఎదురుగా వెళ్ళి.

"ఇప్పుడే ఇందాక..అబ్బ! కూర్చోరా" అని విసుక్కుంటూ కొడుకుని కూలేసింది. వాణ్ణి నే తీసుకొన్నాను. ముద్దు పెట్టుకోను నా కిష్టం లేకపోయినా రాధని చూసి ముద్దెట్టుకొన్నాను. "నీ పేరేం బాబూ?" అంటూ.

"ఆఁ" ఆ వెధవని నువ్వు తాకుతావనుకోలేదుసుమా! వాడికి పేరొకటి తక్కువ..." రాధ ముహం చిట్లించింది.

"ఏమిటికథ రాధా! మీవారొచ్చారా!" అన్నాను. నాకెందుకో సంతోషం వేసింది.

"ఇంకో జన్మకి: శారదా! నువ్వు నిజంగా ఎప్పటికీ అదృష్టవంతురాలివి. మాట తప్పిందానికి శిక్ష అనుభవించి వచ్చాలే. ఈ జన్మలో......"దాని శరీరం వణికింది. కళ్ళు ఎఱ్ఱపడ్డవి.

నేను కొద్దిగా ఆశ్చర్యపడ్డాను "కథేమిటే మాతల్లీ!" నాలో సంతోషం ద్విగుణీకృతమయింది.

ఎస్. రాజేశ్వరీరాణి

"కథ! నాబతుకు ఒకథ అయిపోయింది ఆఖర్న! నిజంగా గర్భశత్రువే ఆడదానికి మొగుడు. అమ్మయ్య! నీ స్నేహంవల్ల కొద్దిగా పుణ్యం చేసుకొన్నాను కాబోలు. ఇప్పటికన్నా ఆ నరకకూపంనుంచీ బయటపడ్డాను. నాకో ఉద్యోగమన్నా చూడు. లేదా నీ పుస్తకాలెత్తుకొని ప్యూనులాగ వస్తాను నీవెంట. అంతేకానీ......"

వున్నట్లుండి కథ ఇలాగ తయారయి నా చెవిలో పడేసరికి చెవులు గింగురుమన్నయ్. "రాధా! నువ్వు జగండవేసి వచ్చినట్లుంది. కడప విడిచిరావడంతగదు వివాహితురాలికి. నాలుగేళ్లు కాపురం వెలిగించావు. హఠాత్తుగా ఏంవచ్చింది?"వ్యంగ్యంగాఅన్నాను.

"ఏంవచ్చిందా! రాంది వచ్చిది కాబట్టే ఇలా వచ్చాను. అందులో మొగుడు అందంగా వుండాలని ఆడపిల్ల కల కనటం మొదటితప్పు. వాణ్ణి పెళ్లాడటం రెండో తప్పు. వాడే సర్వస్వం అనుకోనడం మూడోతప్పు........."అగ్గో క్తిలో దాని నోరు మూశాను. నాకు నవ్వొచ్చింది.

"నిలుపురాధా! ఎవరేనావినగలరు. ఇంటివాళ్లు గదిలోకి రాబోయేరు నీ ఆవేశం చూసి. నీకింకా పిల్లతనం పోలేదు"

"నోరుమూయ్ శారదా! నీ వేళాకోళం నాకూ తెలుసు: పిల్లతనం పోయింది పిల్లవానిమీద ఆశపోయింతర్వాత."

"ఆ పిల్లవాడేం తప్పు చేశాడు?" నా సంతోషం ఏమని రాయడం?

రాధ ఓ కథ చెప్పింది. దాంతో రవిమీద నాకు కోపం, అసహ్యం కూడా కలిగింది. "రాధా! నీకు వుద్యోగం రాకపోతే పోయింది. మనిద్దరికీ ఎవ్వరూ లేకపోయినా నీకు నేను, నాకు నీవు నీ పాపకి మనిద్దరం వున్నాము" అన్నాను. రాధ నాతో చెప్పిన కథ మీ కనవసరం అనుకొంటాను.

దాదాపు నెల రోజులు తిరిగిపోయింది. రాధకీ నాలుగు ట్యూషన్లు కుదిర్చాను. ట్యూషన్‌కి పాతిక! రాధ ట్యూషన్ చెప్పడంలో అందెవేసిన చెయి. ఓరోజున రాధ డాక్టరు గారమ్మాయికి ట్యూషన్ చెప్పను పోయింది. గదిలో నేనూ బాబూ వున్నాము. నే నేదో రాసుకొంటుండగా ఓ వ్యక్తి రావడం బాబును ఎత్తుకోవడం జరిగిపోయిం తర్వాత తలెత్తాను. బాబు పోలికలు ఆ వ్యక్తికి అట్టే ఏమిటి? అసలే లేవు! కానీ అతను రవి అని మాత్రం తెల్సుకొన్నాను. బాబుని ప్రియంగా (పైకో, లోపలికో) ముద్దెట్టుకొని నావేపు చూసి "మీ స్నేహితురా లేదీ?" అని అడిగాడు. నాకు ఒక్కటి అర్థంకాలేదు. రాధ చెప్పడం: బాబంటే అగ్గిలో ఉప్పని రవికి. కానీ ఆ ప్రియమైన లాలింపు! ముద్దు?

"బాబూ! దా" అన్నాను. వాడు రాలేదు. రవి నవ్వాడు.

"ఆలు మగల మధ్య మీ రిరుక్కోవడం నాకంత తృప్తిగా లేదండి. రాధని నయానా, లేక భయానా పిల్చుకోపోవడానికి నాకు హక్కుంది. దయచేసి మీరిందులో తలదూర్చకండి. ఇది నా ఫస్టు, లాష్టు వార్నింగ్ కూడా! ప్రస్తుతం మీ గదిలో నే వుందనుకొంటాను రాధ. మీరూ దానికి మంచి మాటలు చెప్పి నా వెంట వచ్చేటట్లు చెయ్యాలి."

నాకు అరికాలినుంట తల కెక్కింది. కులట అని తలుపు బీగం వేసుకొని వెళ్ళిన వాడు ఈ బుద్ధి ఎక్కడి కెళ్ళింది రవికి! నేనుకూడా బుద్ధిమాటలు చెప్పి పంపాలట కూడా!

"రవి బాబూ! మిమ్మల్ని నేను బొత్తిగా ఎరగనిదాన్ని కాదు. రాధ నా ప్రాణ స్నేహితురాలని మీకు తెలిసినందుకు చాలా సంతోషం! రాధపై మీకు విశ్వాసం లేదని,

భార్య:— "ఏమండీ, నా 'వనితావనం' పుస్తకం కనిపించడంలేదు, మీరేమన్నా చూశారా?"

భర్త:— "ఇప్పుడు దాంతో నీకేంపని? ఆఫీసు టైమవుతోంది, ముందు వంట చెయ్యి."

భార్య:— "పుస్తకంలేందే వంటఎలా చెయ్యమంటారు? రోజూ ఆ పుస్తకంచూసి, అందులో ప్రకారమేగా నేను వంటచేసేది?"



"సలలిత మురళీ నినాదమదిగో మరల వినెదను..."

ఫోటో—ఎస్. ఆర్. ఉమామహేశ్వరరావు, (పార్వతీపురం).

ఆమె కులట అని ఆనాడు తలుపు బీగం వేసకొని వెళ్ళారు కాదా? అటువంటి కులటకి నేను ఎన్ని బుద్ధిమాటలు చెప్పినా చెవి కెక్కుతుందా! మీరెలా దాంతో కాపరం సాగిస్తారు? ఆనాటి అనుమానిత రాధ ఈనాడు ఏ కారణంచేత అభిమానపు, అనురాగపు రాధ అయిపోయింది? దయచేసి బాబుని ఇలా ఇచ్చి వచ్చినదారి పట్టుకోవడం మీకు మర్యాదగా వుంటుంది. నా స్నేహితురాలు నిరక్షరకుక్షి కాదు; మీవంటి భర్తచేత అవమానించపడి ఆ అవమానం మర్చిపోయి తిరిగీ మీ పాదదాసి అయ్యేందుకు. దానికో దారి చూపాను. తన పాపని అది పోషించుకోగలదు. ఒక్క క్షణం వుంటానికి వీలుండదు. దయచేసి వెళ్ళండి రాధ వచ్చేలోగా......" నా ఉపన్యాసం బాగా విన్నాడు. ఏమనుకొన్నాడో గానీ...బాబుని విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. అలా అతను వెళ్ళిపోయినందుకు కాదు వెళ్ళగొట్టినందుకు నేను చాల గర్వపడ్డాను. రాధ వుంటే కొంచానికి ఘటం తొలిగిపోదు... పెద్దరచ్చబండక్రింద నా గది తయారయిపోను!...

రాధ రాగానే గర్వంగా ఆరంభించాను "బాబూ! ఇందాక మీనాన్న వచ్చాడా?" అది ఎందుకో వులిక్కిపడి నావేపు చూసింది. నేను తిరిగీ అన్నాను "రాధా! కాశెత్తుకొని పారిపోయాడు. ఒకే ఒక నిముషం మాట్లాడాను. అదీ ఎంచినట్టు నాలుగు వాక్యాలు. నాలుగూ గురి తప్పని శరాలు! నీ శత్రువు...అంటే నీ మొగుడు అదే పోక!...ఎంత ఇష్టంగా బాబుని ఎత్తుకొన్నాడనుకొన్నావు......" నేనింకా ఏదో చెపుతుండగనే అది గాబరాగా "నిజంగా వచ్చారా వారు. శారదా! నిజంగా" అని అడిగింది.

"ఆఁ...నిజంగానే వచ్చాడు" నేనడిగిన మాటలు అతడన్న మాటలు చెప్పాను.

"శారదా! నువు మాట్లాడిన వైనం నాకేం బాగాలేదు. ఏమనుకొంటాగో వారు. నేను చెప్పి అడిగించాననుకోరుకదా! నువిలా మాట్లాడుతావని అనుకోలేదు శారదా! నువే నాకు గర్భశత్రువువి" నేనులిక్కిపడ్డాను. నాకు తెలీకుండా నా చేతులు నా చెవుల్ని మూసినయ్. బాబుని ఎత్తుకొని రాధ వెళ్ళిపోతుంటే గుడ్లప్ప చెప్పుకొని చూస్తూండిపోయాను! శత్రువుని నేనా?